బాధిత కుటుంబానికి పరామర్శ

వెల్దండలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, జూలై 8 : మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కూన స్కైలాబ్ తల్లి కృష్ణమ్మ ఇటీవల మృతి చెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. అదేవిధంగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన దెందిభాస్కర్‌రెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని జైపాల్‌యాదవ్ పరామర్శించి, భాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, భాస్కర్‌రావు, విజయ్‌గౌగౌడ్, ఆనంద్, శేఖర్, ప్రవీణ్ రవి ఉన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మండల వైద్యాధికారి శృతికి వినతి పత్రాన్ని అందజేస్తున్న శివరాములు

వంగూరు, జూలై 8 : ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి శృతికి ఆశ వర్కర్లతో కలిసి సీఐటీయూ జిల్లా నాయకుడు శివరాములు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తున్న ఆశలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం నెలకు రూ.9వేల వేతనంతో కుటుంబాలను వారు ఎలా పోషించుకుంటారన్నారు. ఆశలకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా వాటిని ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ మండలాధ్యక్షురాలు చంద్రకళ, సీఐటీయూ నాయకులు రాఘవేందర్, ఆశలు లక్ష్మమ్మ, పద్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

- జిల్లా సెక్టోరియల్ అధికారి మురళీధర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సెక్టోరియల్ అధికారి

కోడేరు, జూలై 8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి మురళీధర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఎంపిక వాటిలో కలెక్టర్ మంజూరు చేసిన రూ. లక్ష నిధులతో మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాలలో కొత్తగా పాఠశాలల్లో చేర్పించుకున్న విద్యార్థుల వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలకు కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు జిల్లా కేంద్రంలోని కెనరా బ్యాంక్‌లో పాఠశాల యాజమాన్య కమిటీ అకౌంట్‌ను ఓపెనింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ నిర్మల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, కంప్యూటర్ ఆపరేటర్ నాగేంద్రం, సీఆర్పీలు బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అమ్రాబాద్ శాఖ (05647), నాగర్‌కర్నూల్ జిల్లా.

స్వాధీనతా ప్రకటన (లాంఛన ప్రాయం)
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమ్రాబాద్ శాఖ (05647), నాగర్‌కర్నూల్ జిల్లా** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత/గ్యారంటార్: శ్రీ వడుగుల శ్రీనివాసులు, తండ్రి: శ్రీ బాలకిష్టయ్య,** చిరునామా: ఇం.నెం. 5-10, మెయిన్ రోడ్, అమ్రాబాద్ గ్రామం & మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా. **గ్యారంటార్: శ్రీమతి వడుగుల సుధారాణి, భర్త: వడుగుల శ్రీనివాసులు,** చిరునామా: ఇం.నెం. 5-10, మెయిన్ రోడ్, అమ్రాబాద్ గ్రామం & మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా. **A/c. No. 38976016044 / 41798549977** వారికి **12-04-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **12-04-2024 నాటికి A/c. No. 38976016044 కొరకు రూ. 14,17,162/- + A/c. No. 41798549977 కొరకు రూ. 11,50,540/- = మొత్తం రూ. 25,67,702/- (ఇరవై ఐదు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల రెండు రూపాయలు మాత్రమే)** + చార్జీలు + ఖర్చులను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) సెక్షన్ క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **04-07-2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **02-07-2024 నాటికి A/c. No. 38976016044 కొరకు రూ. 10,75,364/- + A/c. No. 41798549977 కొరకు రూ. 13,78,513/- = మొత్తం రూ. 24,53,877/- (ఇరవై నాలుగు లక్షల యాభై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** + దానిపై వడ్డీ + చార్జీలు + ఖర్చులను తిరిగి చెల్లించిన మొత్తాలు తగ్గించి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమ్రాబాద్ శాఖ, నాగర్‌కర్నూల్ జిల్లా** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

ఆస్తి వివరణ

అచ్చంపేట వద్ద SRO, 10-01-2019 తేదీనాటి రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 164/2019 ప్రకారం **శ్రీమతి వడుగుల సుధారాణి, భర్త: వడుగుల శ్రీనివాసులు**కు చెందిన, నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట టౌన్ మరియు మండలం, వెంకటేశ్వరా కాలనీ వద్దగల సర్వే నెం. 310లో 160 చ.గజాల విస్తీర్ణంగల ప్లాట్ నెం. 127 & 12లో ఇం.నెం. 20-18/M/10పై నిర్మించిన ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 20' వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నెం. 130, **ఉత్తరం:** ప్లాట్ నెం. 126, **దక్షిణం:** ప్లాట్ నెం. 128.

తేదీ: 04-07-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: అమ్రాబాద్ **SARFAESI చట్టం, 2002 క్రింద, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **NAYEEMUNNISA BEGUM**, W/o **MOHAMMED ABID HUSSAIN**, R/o H.No.11-49 Station Road, Ganesh Colony, Kothakotta, Wanaparthy Dist, My old name is **NAYEEMUNNISA**, I have changed Name as **NAYEEMUNNISA BEGUM**, W/o **MOHAMMED ABID HUSSAIN.**

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలు పంపాలి

- నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోశ్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్, జూలై 8: స్థానిక సమస్యలను పరిష్కరించే దిశగా ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను రూపొందించి వాట్సప్ ద్వారా పంపాలని కలెక్టర్ బాదావత్ సంతోశ్ తెలిపారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణ ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహాల పరిశ్రమల ఆవిష్కరణలు, స్థానిక సమస్యలు పరిష్కరించే అంశాల ఆవిష్కరణలను రూపొందించి, ఆగస్టు 3వ తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. ప్రదర్శన యొక్క ఆవిష్కరణలపై రెండు నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫొటోలు, వంద పదాలతో ఆసక్తిగల ఔత్సాహికులు 9100678543నెంబర్‌కు వాట్సప్ ద్వారా పంపాలని పేర్కొన్నారు. వృత్తి, ఊరిపేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలని, ఆవిష్కరణలు ఆగస్టు 3వ తేదీన పంపాల్సి ఉందని పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో 68 ఫిర్యాదులు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 68 ఫిర్యాదులు అందాయి. ఈసందర్భంగా కలెక్టర్ సంతోశ్ ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, సీపీవో భూపాల్‌రెడ్డి, ఏవో చంద్రశేఖర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు వినతి

వెల్దండ, జూలై 8 : మండలంలోని బుడ్డోన్‌పల్లిలో ఇండ్లు, పాఠశాల స్థలం పేరిట వచ్చే రైతు బంధును నిలిపివేయాలని సోమవారం తాసీల్దార్ రవికుమార్‌కు బుడ్డోన్‌పల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 137లోని 4-16 ఎకరాల్లో ఇండ్లు, పాఠశాల నిర్మించారని, అయితే గ్రామానికి చెందిన కొంతమంది పేరిట ధరణిలో నమోదై ఉందని, వారి పేరిట రైతు బంధు సాయం వస్తుందని ఆరోపించారు. ధరణిలో నుంచి వెంటనే వారి పేర్లు తొలగించి గ్రామ కంఠం కింద నమోదు చేయాలని తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, మల్లయ్య, సాయి, అల్లాజీ, శ్రీను, సత్యం, బాలస్వామి ఉన్నారు.

పథకాలకు అర్హులు నమోదు చేసుకోవాలి

చారకొండ, జూలై 8 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అర్హులుగా ఉండి పథకాలకు ఎంపిక కానీ లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయంలో ఉచిత విద్యుత్, వంట గ్యాస్ సబ్సిడీ సంబంధితన పత్రాలతో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారుల దరఖాస్తు నమోదు ఆయన పరిశీలించారు. గ్రామాల్లో అర్హతలు ఉండి పథకం అందని లబ్ధిదారులు ఉంటే సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గణేశ్ పాల్గొన్నారు.

వెల్టూర్‌లో ఉపాధి గ్రామసభ

ఉప్పునుంతల, జూలై 8 : మండలంలోని వెల్టూర్‌లో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకంపై గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో గత సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులపై మూడు రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన పనులపై చర్చించారు. అనంతరం నూతన జాబ్ కార్డులు, కొత్త పనులపై చర్చించారు. రైతుల పొలాల్లో లెవలింగ్ చేయడం అందరికి పారదర్శకంగా చేయాలని, పశువుల షెడ్లు ఏర్పాటుపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌పీ అశోక్, టీసీ సింగోటం, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, మాజీ సర్పంచ్ లింగమయ్య, వేణుగోపాల్, వెంకటయ్య, బాలరాజు, శ్రీశైలం, పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

వంగూరు/కొల్లాపూర్/బిజినేపల్లి/చారకొండ/అచ్చంపేటరూరల్/అచ్చంపేటటౌన్, జూలై 8 : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్సార్ జయంతిని సోమవారం వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నేతలు నివాళులర్పించారు. అదేవిధంగా కొల్లాపూర్, బిజినేపల్లి, చారకొండ, అచ్చంపేట మండలాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసిన అభివృద్ధి పథకాలను గుర్తు చేసుకున్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌కు కంప్యూటర్ల వితరణ

కల్వకుర్తి, జూలై 8 : కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు సోమవారం రోటరీ క్లబ్, హార్ట్ ఫుల్ నెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.4లక్షలు విలువ చేసే కంప్యూటర్లను వితరణ ఇచ్చారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచేందుకు పాఠశాలకు కంప్యూటర్లు అందించనట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలు నాయక్, రోటరీ క్లబ్ బాధ్యులు గిరిబాబు, హార్ట్‌పుల్‌నెస్ అసోసియేషన్ సభ్యులు వేణు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

లింగాల, జూలై 8 : వానకాలంలో సాగు చేసిన మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశించి నష్టపరుస్తుందని రైతులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సూరాపూర్ గ్రామ శివారులో సాగు చేసిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడకపోవడంతో కత్తెర పురుగు ఆశించి నష్టపరుస్తుందని, వ్యవసాయ అధికారులు సూచనలతో బెంజోట్ మందును ఎకరాకు 100గ్రాములు పిచికారీ చేసుకొవాలన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

చారకొండ, జూలై 8: మండలంలోని జూపల్లి గ్రామంలో సత్యహరిచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు ఆ సంస్థ చైర్మన్ రాములు యాదవ్ వీల్ చైర్లు పంపిణీ చేశారు. సత్య హరిచంద్ర ఫౌండేషన్‌తో తన వంతుగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు అంకిళ్ల రామస్వామి, పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ధ్రువపత్రాల పరిశీలన

బిజినేపల్లి, జూలై 8: మండలంలోని పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంజినీరింగ్ కళాశాల ప్రవేశాలకు నిర్వహించిన ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన సోమవారం ముగిసినట్లు ఎఫ్‌సెట్ జిల్లా కోఆర్డినేటర్ విద్యారాణి తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలనలో 877 మంది విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోగా, 864 మంది సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైనట్లు తెలిపారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 8: మున్సిపాలిటీలో విద్యుత్ దీపాలు, మురికి కాలువలు, చెత్త బండ్ల నిర్వహణపై ఫిర్యాదులు వస్తున్నాయని, కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, కౌన్సిలర్ల సాకారంతో ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ కల్పన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం విస్తరిస్తున్న సందర్భంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి ఇస్తే, పరిష్కరించేందుకు తాను అందుబాటులో ఉంటానన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో చైర్మన్ కల్పన, వైస్ చైర్మన్ బాబురావు, కమిషనర్ నరేశ్‌బాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ధర్నా

- ఏపీఎం హామీతో విరమణ

అమ్రాబాద్ రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

అమ్రాబాద్, జూలై 8 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం మండలంలోని మహిళా సంఘాలు ధర్నా నిర్వహించారు. మండలంలోని బీకే తిర్మలాపూర్, బీకే ఉప్పునుంతల, బీకే లక్మాపూర్, లక్మాపూర్ తండా గ్రామాల్లోని మహిళా సంఘాలకు వాటర్‌షెడ్ పథకం కింద రూ.82.49లక్షల మండల సమాఖ్య ద్వారా గ్రాంటు చేయబడ్డాయని, అందులో తమ పేర్లు లేవని నాలుగు గ్రామాలకు చెందిన మహిళలు ధర్నా చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకొని మహిళా సంఘాల ఏపీఎం రామ్‌రెడ్డిని వివరణ కోరగా గత జనరల్ ఎన్నికల ముందు మహిళా సమాఖ్య నుంచి బడ్జెట్ వచ్చిందని ఎన్నికల కోడ్ కారణంగా ప్రక్రియ నిలిచిపోయిందని తిరిగి సర్వే నిర్వహించామని త్వరలో గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి లబ్ధిదారులను గుర్తించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులను ఎన్నుకొని అందరికీ గ్రాంటు అందేలా చేస్తామని తెలపడంతో వారు ధర్నాను విరమించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళా సంఘాలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దోస్త్ మేరా దోస్త్

- సింగోటం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు

సింగోటంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కొల్లాపూర్, జూలై 8 : దోస్త్ మేరా దోస్త్ అంటూ.. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొల్లాపూర్ మండలం సింగోటం ప్రభుత్వ జిల్లాపరిషత్ పాఠశాల 2000-01 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. బ్యాచ్‌లో ఎవరికైనా కష్టాలు వస్తే చేదోడు వాదోడుగా ఉండాలని తీర్మానం చేసుకున్నట్లు పూర్వవిద్యార్థి కిరణకుమార్ తెలిపారు.

చెంచు బాలకార్మికులను వేధించిన వారిని శిక్షించాలి

పెద్దకొత్తపల్లి, జూలై 8 : మండలంలోని మారెడుమానదిన్నెలో చెంచు బాలకార్మికులను వేధించిన సొప్పరి బంగారయ్య, కృష్ణయ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా పౌరహక్కుల సంఘం కార్యదర్శి జక్క బాలయ్య, సత్యనారాయణ, వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం చెంచు బాల మాసయ్య కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. బాలకార్మికులచే వెట్టి చేయించుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సంస్థ జిల్లా సభ్యుడు శ్రీనివాసులు ఉన్నారు.

బీఎన్ఎస్ సెక్షన్‌లో తొలి కేసు

తిమ్మాజిపేట, జూలై 8: కొత్తగా అమలులోకి వచ్చిన బీఎన్ఎస్(భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ కింద మండలంలోని తొలి కేసు నమోదైందని ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పుల్లగిరి పంచాయతీ పరిధిలోని బండమీది తండాకు చెందిన వెంకటేశ్ ఇంటి ముందు ఉన్న చెట్లను ధ్వంసం చేయడంతో పాటు, ప్రశ్నించిన వెంకటేశ్‌ను, అతని భార్య అంజమ్మపై సోమవారం దాడి చేసిన ముగ్గురిపై బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సులువుగా ఆంగ్ల భాష అభ్యసన

అచ్చంపేటరూరల్, జూలై 8 : ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే చిన్నారులకు సరళమైన మర్యాద పూర్వకమైన పదాలతో ఆంగ్ల భాషను సులువుగా నేర్పించవచ్చని శిక్షకురాలు గుజరాత్ రాష్ట్రానికి చెందిన బాగదీయా అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారంగా జిల్లా విద్యశాఖ ఆధ్వర్యంలో అచ్చంపేట డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమికస్థాయిలో ఒకటి, రెండో తరగతులను బోధిస్తున్న ఉపాధ్యాయులకు పొనెటిక్స్‌తో ఇంగ్లిష్ బోధన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో రామారావు ప్రారంభించి మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వ పాఠశాలలో అడుగు పెట్టిన విద్యా ర్థులకు ఏవిధంగా బోధించాలి, బోధనలో మెలుకువలు తెలుసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీ అంజల్‌సేత్, అధికారులు జీవన్‌కుమార్, జీహెచ్‌ఎం గోపాల్, సరళ, మహదేవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

కల్వకుర్తి రూరల్, జూలై 8 : దళిత ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సై శ్రీరాములు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సీఐ, కానిస్టేబుల్‌పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో సంఘం నాయకులు అశోక్, కురుమయ్య, మిడ్జిల్ బాలయ్య, ప్రవీణ్‌కుమార్, బాల్‌రెడ్డి, చెన్నకేశవులు, మాధవ్, కిరణ్‌కుమార్, జంగయ్య, వెంకటయ్య ఉన్నారు.

సమాజ సేవలో ముందుండాలి

- మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి

అచ్చంపేటరూరల్, జూలై 8 : మహిళలు చైతన్యవంతమై సమాజంలో సేవ కార్యక్రమాల్లో ముందు వరుసలో నిలవాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి అన్నారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకోని పట్టణానికి చెందిన రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రెండు రోజుల పాటు గోరింటాకు సంబురాల వేడుకలను నిర్వహించినట్లు రక్షిత మహిళా సొసైటీ అధ్యక్షురాలు జయమ్మ తెలిపారు. కా ర్యక్రమంలో కౌన్సిలర్ సునితరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవిలత, కోశాధికారి అంజలి, బి.స్వాతి, కళావతి, రాధిక పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, జూలై 8 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో వచ్చిన బాధితులతో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలపై ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజావాణికి అధికారులు డుమ్మా

- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

చారకొండలో ఫిర్యాదు స్వీకరిస్తున్న తాసీల్దార్ ప్రమీల

చారకొండ, జూలై 8 : మండలంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించాలని ఉన్నాతాధికారులు ఆదేశాలున్నా చారకొండ మండలంలో వివిధ శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు సక్రమంగా హాజరుకాకపోవడంతో ఫిర్యాదుదారులు జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు. ప్రజావాణికి మండలంలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి ప్రజావాణికి అధికారులు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి తాసీల్దార్ ప్రమీల హాజరుకాగా తిమ్మాయిపల్లికి చెందిన కొండ్రెడ్డి లక్ష్మయ్య భూసమస్యపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

కల్వకుర్తి, జూలై 8 : బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని, లేని పక్షంలో చట్టపరంగా చర్యలు తప్పవని ముస్కాన్ స్మైల్ టీం ఎస్సై అంజయ్య అన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని ఓ బైక్ మెకానిక్ దుకాణంలో బాలుడు పనిచేస్తున్నాడనే సమాచారంతో సోమవారం ముస్కాన్ టీం దుకాణం వద్దకు వెళ్లి బాలుడుని గుర్తించారు. సదరు బాలుడిని నాగర్‌కర్నూల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరు పరిచినట్లు ముస్కాన్ ఎస్సై యాదయ్య తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై నర్సింహ, హెడ్ కానిస్టేబుల్ పాండునాయక్, డీసీపీయూ యూనిట్ మధు బాబు, లేబర్ జూనియర్ ఆఫీసర్ సప్తగిరి, కోనేరు సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌యాదవ్, చైల్డ్ లైన్ ప్రతినిధి ప్రమీల, హోంగార్డు అరుణ తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

తిమ్మాజిపేట, జూలై 8: మండలంలోని ఆవంచలో విత్తనాలు, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల కంపెనీల వివరాలు, ఎక్కడి నుంచి వచ్చాయి? బ్యాచ్ నెంబర్ తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీలర్లు విధిగా తమ లైసెన్స్‌లను రెనివల్ చేసుకుని, అందరికీ కనిపించేలా దుకాణాల్లో ప్రదర్శించాలన్నారు. నాణ్యత కలిగిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, ప్రతి రోజూ స్టాక్ విక్రయాలు, నిల్వల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. రైతుల వివరాలను రిజిస్టర్‌లో రాయాలని, రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని చెప్పారు. ఎరువులు పీవోఎస్ మిషన్ ద్వారా అమ్మాలని, కొనుగోలు చేసిన రైతుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

నూతన భవనాన్ని నిర్మించాలి

- సీపీఎం నాయకుడు కిరణ్‌కుమార్

కొల్లాపూర్, జూలై 8 : కొల్లాపూర్ మండలం నార్లపూర్ గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక పాఠశాల భవనాలను కూల్చి వేసి నూతన భవనాలను నిర్మించాలని సీపీఎం నాయకులు కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల భవనాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పై కప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చిన్న పాటి వర్షానికే పాఠశాల ఆవరణ మొత్తం జలమయమవుతున్నదని, ప్రభుత్వం వెంటనే విద్యార్థుల భవిష్యత్‌కు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

అచ్చంపేటటౌన్, జూలై 8 : నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులును అచ్చంపేట టౌన్ మొబైల్స్ యూనియన్ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు నేతాజీ, ఉపాధ్యక్షుడు ఎండీ గౌస్‌పాషా, శ్రీకాంత్, రవి, రాజేశ్, సంతోశ్, వెంకటేశ్, కిరణ్, నవీన్, గణేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ధర్నా

నాగర్‌కర్నూల్, జూలై 8: జీవో 10ని రద్దు చేసి చే యాలని, అంగన్‌వాడీ టీచర్‌కు రూ.2లక్షలు, ఆయమ్మలకు రూ.లక్ష, రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీడీపీవో కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలు పు మేరకు అంగన్‌వాడీ టీచర్లు సోమవారం దీక్షలు ప్రా రంభించి, నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య, అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సువర్చల, రాధమ్మ, సీతమ్మ, సరోజమ్మ, అండాలమ్మ, పద్మ, లక్ష్మి, బాలమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు